COMMISSIONER OF COLLEGIATE EDUCATION
GOVERNMENT OF ANDHRA PRADESH
**GOVERNMENT DEGREE COLLEGE – RAJAMPETA**

## ANNAMAYYA DT.



# NEWS LETTER

GOVERNMENT DEGREE COLLEGE

RAJAMPETA

SEPTEMBER

2025

NEWS LETTER **TELUGU** FOR THE MONTH OF SEPTEMBER-2025

"NEWS PAPERS ARE THE WORLD'S MIRRORS"



**డా.బి.పురుషోత్తమ్,** M.Sc., B.Ed., Ph.D.

**ప్రిన్సిపాల్**




**కళాశాల అధ్యాపక సిబ్బంది**

# విషయ సూచిక

## సంపాదక వర్గం

డా.బి.పురుషోత్తం,
ప్రిన్సిపాల్,
ప్రధాన సంపాదకులు.

యమ్.జయచంద్ర బాబు,
IQAC కోఆర్డినేటర్, గణితం ఉపన్యాసకులు.

శ్రీ చాన్ బాష,
ఆంగ్లోపన్యాసకులు,
ఆంగ్ల సంచిక సంపాదకులు.

శ్రీ బి.నాగరాజ,
అధ్యాపకులు, తెలుగు విభాగం.
తెలుగు సంచిక సంపాదకులు.

శ్రీ నరేష్ బెహెరా,
అధ్యాపకులు, కంప్యూటర్ విభాగం,
శిరీష 1st BCom(C.A.)
విద్యార్థి కన్వీనర్

| నెల | సంవత్సరం |
|---|---|
| సెప్టెంబర్ | 2025 |


| Contents | Page No: |
|---|---|
| 1.సిబ్బంది విజయాలు (అవార్డులు మరియు విజయాలు) | - |
| 2.విద్యార్థుల విజయాలు (అవార్డులు మరియు విజయాలు) | - |
| 3.ప్రజా సంబంధ విశేషాలు (తరగతి యేతర) | 5 |
| 4.విషయ విభాగ వార్తలు | 7 |
| 5.క్రీడలు మరియు NCC సంబంధ కార్యకలాపాలు | 10 |
| 6. పత్రికా ప్రచురణ వార్తలు | - |
| 7.సాహిత్య విభాగం | 11 |

## సెప్టెంబర్ నెలలో జరిగే అన్ని ఈవెంట్‌ల గురించి ప్రిన్సిపాల్ సంక్షిప్త అవలోకనం




డా.బి.పురుషోత్తమ్

M.Sc., B.Ed., Ph.D.
ప్రిన్సిపాల్

**ప్రిన్సిపాల్ డెస్క్ నుండి (అన్ని ఈవెంట్ ల సంక్షిప్త అవలోకనం) :**

**2025 సెప్టెంబర్** నెలలో మా కళాశాల పాఠ్యాంశాలలో ప్రగతిశీలత, పాఠ్యేతర అంశాల పట్ల విస్తృతమైన కృషికి, కళాశాల అభివృద్ధికి నేను మా సిబ్బంది ప్రతినెలా సానుకూలంగా ఆలోచిస్తామని ఆశిస్తున్నాను. సిబ్బంది మరియు విద్యార్థులు సాధించిన విజయాలు ఈ న్యూస్ లెటర్ ఎడిషన్ లో చేర్చబడ్డాయి

| సెప్టెంబర్ -05 | సెప్టెంబర్ – 10 |
|---|---|
|   |   |
| **ఉపాధ్యాయ దినోత్సవం** | **ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం** |

# ప్రజాసంబంధ విశేషాలు మరియు తరగతి యేతర విశేషాలు

**01-09-2025 “SATHEE” శిక్షణ పై అవగాహన**







కేంద్ర ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ మరియు IIT కాన్పూర్ లు సంయుక్తంగా నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలకు శిక్షణ నిచ్చు నిమిత్తం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన SATHEE(Self-Assessment Test and Help for Entrance Exams) పై అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి సంబంధించిన వెబ్సైట్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవలసినదిగా సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వి.పార్వతి గారు, బి.నాగరాజ గారు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.


**06-09-2025 కళాశాలను సందర్శించిన ఆరోగ్య శాఖామంత్రి**






ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య శాఖామంత్రి వై.సత్యకుమార్ యాదవ్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో కళాశాల యన్.సి.సి. విద్యార్థులు వారికీ గౌరవ స్వాగతం పలికారు. తదనంతరం వారు ప్రిన్సిపాల్ డా.పురుషోత్తమ్ గారితో కలిసి నైపుణ్య శిక్షణ విభాగాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. కార్యక్రమంలో ఈవిద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

**10-09-2025 ఇంటర్నల్ పరీక్షల నిర్వహణ**




కళాశాలలో సెప్టెంబరు 9 నుండి 11వ తేది వరకు ఇంటర్నల్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. మూడు మరియు ఐదవ సెమెస్టర్ లకు ఈ పరీక్షలు నిర్వహించారు. సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహించారు.

# విషయ విభాగ వార్తలు

## 02-09-2025 తెలుగు విభాగం అతిథి ఉపన్యాసం





కళాశాలలో తెలుగు విభాగంలో లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్న బి.నాగరాజ సెప్టెంబర్ 2వ తేదీన రాపూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి ఉపన్యాసం ఇచ్చారు. తెలుగు భాష ప్రాచీనత మరియు ప్రాధాన్యత అన్న అంశంపై వారు ప్రసంగించారు. ఈ సందర్భంగా రాపూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతయ్య మరియు అధ్యాపకులు మోహన్ రావు గారు వారిని సాదరంగా గౌరవించారు.

# 16-09-2025 ఓజోన్ దినోత్సవం కార్యక్రమం నిర్వహణ









కళాశాలలో సెప్టెంబర్ 16వ తేదిన ఓజోన్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం జువాలజీ విభాగం అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకట నరసయ్య గారు ఓజోన్ పొరను కాపాడుకోవలసిన ఆవశ్యకతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది యస్.భాస్కర్రావు గారు, డా.చంద్రమోహన్ గారు, నాగేష్ బాబు గారు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.






## 16-09-2025 పశువుల నిర్వహణ పై ఒప్పందం



**LINKAGE** Dt: 16/09/2025

From

Department of Zoology
Govt. Degree College
Rajampeta
Annamayya Dt.

With

Sri. A. Diwakar Reddy
Management of Cattle farm
Noonevari palli Road
Rajampeta
Annamayya Dt.

Objectives

- To know the knowledge about the Structure of Cattle farm
- To know the Identification characters of cattles.
- To know the importance of Cattles in the Society.
- To know the Milk Yielding of Cows.
- To enrich the knowledge of the students about cattles by the entrepreneur.

Iam very much happy to share expertise owned by me which was planned, purposeful, progressive and systematic process to create positive vibrations in students of Govt. Degree College, Rajampeta, Annamayya Dt.

We express our gratitude and appreciation for the efforts sharing a derivative expertise owned by Sri A. Diwakar Reddy, Management of Cattle farm, Noonevari palli road, Rajampeta (Mandal), Annamayya DT.
The duration of this linkage is two years from the date of made.

For and on behalf of Dept. of Zoology — Lecturer in Zoology, Government Degree College, Rajampet, Kadapa (Dt.)

PRINCIPAL, Govt. Degree College, RAJAMPET - 516 115, Annamayya Dist.

Signature For and on behalf of — A. DIWAKAR REDDY 16-9-25
Date:

స్థానిక మేనేజ్మెంట్ అఫ్ క్యాటిల్ ఫామ్ నిర్వాహకులు శ్రీ ఎ.దివాకర్ రెడ్డి గారు కళాశాల జువాలజీ విభాగం అధ్యాపకులు చంద్రమోహన్గారు పరస్పరం ఒప్పందం కుదుర్చు కున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పశువుల పెంపకంలో గల మెళకువల తరగతులు నిర్వహించుకొనుటకు ఒప్పందం కుదుర్చుకున్నారు.

## 20-09-2025 జువాలజి విభాగం క్షేత్ర పర్యటన





జువాలజీ విభాగం అధ్వర్యంలో క్షేత్ర పర్యటన చేయడం జరిగింది. స్థానిక నూనేవారి పల్లెలో ఉన్న పశు పెంపక కేంద్రాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పశువుల ఫామ్ ను సందర్శించారు. వారు పశువుల పెంపకంలో గల జాగ్రత్తలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనకు సిబ్బంది డా.చంద్రమోహన్ గారు, బి.సుజాత గారు బాధ్యత వహించారు.






# క్రీడలు మరియు యస్.సి.సి., యస్.యస్.యస్. కార్యకలాపాలు

## 20-09-2025 "క్యాంపస్ గ్రీన్" పై అవగాహన కార్యక్రమం




"క్యాంపస్ గ్రీన్" పై కళాశాలలో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం యన్.యస్.యస్. అధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ వెంకట నరసయ్యగారు కళాశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకుంటామని ప్రమాణం చేయించాడు. ఈ కార్యక్రమంలో సిబ్బంది యస్.చాన్ బాష గారు, బి.నాగరాజ గారు, శివయ్య గారు తదితరులు పాల్గొన్నారు.






# సాహిత్య విభాగం



యస్.సుబ్బ నరసింహులు
అధ్యాపకులు, రాజనీతి శాస్త్రం
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రాజంపేట.

## మేము మిడిల్ క్లాసు వాళ్ళం సర్

(కొంత భాగం సోషల్ మీడియా సౌజన్యంతో)

▪ రూపాయి బియ్యం తినలేం..
50 రూపాయలకి బియ్యం కొనలేం
▪ మున్సిపల్ నీళ్ళు తాగలేం..
మినరల్ వాటర్ కొనలేం
▪ ఇందిరమ్మ ఇళ్ళలో ఉండలేం..
కలల కన్న ఇల్లు కట్టుకోలేం
▪ ప్రభుత్వ బడికి పంపలేం..
కార్పొరేట్ ఫీజులు కట్టలేం
▪ సర్కారు దవాఖానాకు పోలేం..
కార్పొరేట్ బిల్లులు కట్టలేం
▪ సిటీ బస్సుల్లో వెళ్ళలేం..
బండికి పెట్రోలు కొనలేం
ఎందుకంటే..మేము మిడిల్ క్లాస్...వాళ్ళం సర్!!!
కులం పోవాలని చెప్పేది మనమే..
కులం చూసి ఓటు వేసేది మనమే..
అవినీతి పోవాలసేది మనమే..
అవకాశం. వస్తే అవినీతిని సమర్థించేది మనమే..
ఇంటికో భగత్ పుట్టాలని చెప్పేది మనమే..
మన ఇంట్లో మాత్రం బిల్ గేట్స్ పుట్టాలని కోరుకునేది మనమే..
మార్పు రావాలని చెప్పేది మనమే..
అబ్బే పబ్లిక్ మారరండీ అంటూ నిరాశ నూరిపోసేది మనమే..
అందుకే.. మనం జస్ట్ ప్రభుత్వానికి పన్నులు కట్టే ...వెర్రి గొర్రెలు..
ఎందుకంటే..మేము మిడిల్ క్లాస్...వాళ్ళం సర్!!!
అదేమి విచిత్రమో గానీ ... శవాన్ని
ముట్టుకుంటే స్నానం చేస్తాం కానీ కోడి –
మేక - గొర్రె లను చంపి తింటుంటాం.*

ఎంత మూర్ఖులం కాకపోతే ...దీపాన్ని వెలిగించి
చనిపోయిన వారిని గుర్తుకు తెచ్చుకుంటాం కానీ
అవే దీపాలను ఆర్పి పుట్టిన రోజులు జరుపుకుంటాం.
ఎందుకంటే..మేము మిడిల్ క్లాస్...వాళ్ళం సర్!!!
మన ఆచారాలు ఎలాంటివి అంటే....
ప్రాణం పోయిన శవం ముందు వెళ్తుంటుంది –
ఊరు జనం అంత వెనుక వస్తుంటారు.
అలాగే పెళ్ళికొడుకు - పెళ్ళికూతురు
ఊరేగింపులో వెనుక వస్తుంటారు కానీ
ఊరు జనం అంతా ముందు వెళ్తుంటారు.
మంచి పని చేసేవాడు ఊరు ఊరు వెళ్తాడు
కానీ చెడ్డ పని చేసేవాడు ఎక్కడికి వెళ్ళడు ..
సారాయి (వైన్ షాప్) అమ్మేవాడు ఒక దగ్గరే ఉంటాడు
కానీ అదే పాలు అమ్మేవాడు ఊరు ఊరు –
వీధి వీధి - ఇంటి ఇంటికి వెళ్తాడు.
మనం ఎంత తెలివైన వాళ్ళం అంటే ....
పాలవాడుని మాటి మాటికి అడుగుతుంటాం –
నీళ్ళు కలిపావా అనీ,
కానీ మందులో మాటి మాటికి నీళ్ళు కలిపి త్రాగుతుంటాం.
గ్రంథాలయంలో బైబిలు - భగవద్గీత - ఖురాన్ పక్క పక్కనే ఉంటాయి
కానీ ఎప్పుడూ అవి తగువులు ఆడుకోవు....
కానీ అవి చదివేవాళ్ళు మాత్రం
తగువులు ఆడుతూ కొట్టుకుంటూ ఉంటారు.
చర్చి - దేవాలయం - మసీదు అనేవి ఎలాంటి స్థలాలు
అంటే పేదవాడు బయట అడుక్కుంటాడు –
ధనవంతుడు లోపల అడుక్కుంటాడు.
విచిత్రం ఏమిటంటే ......గోడకు తగిలించిన మేకు
జీవితాంతం ఫొటోని మోస్తుంది కానీ మనం
మాత్రం ఆ ఫొటోని పొగుడుతుంటాం
అసలు మేకుని పట్టించుకోం.
ఎవరైనా నువ్వు " పశువు " లా ఉన్నావు అంటే చాలు
కోపగించుకుంటాం కానీ నువ్వు " సింహంరా (పులిరా) " అంటే చాలు
లోలోనే ఎగిరి గంతులు వేసి ఆనందిస్తాం.
నిజమె కదా.....
ఎందుకంటే..మేము మిడిల్ క్లాస్...వాళ్ళం సర్!!!

# నిశీది యాశ్రువుల సముద్రం నేను నా జీవితం



యస్.సుబ్బ నరసింహులు
అధ్యాపకులు, రాజనీతి శాస్త్రం
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రాజంపేట.

ఆరుబయట నులక మంచం మీద ఆకాశంలోని శూన్యాన్ని చూస్తూ ఉన్నాడు రమణ వాళ్ళ జీవితంలాగే ఉండడంతో. చేతిపై తల ఆనించి నిద్ర పోతూవుంది తన నాలుగేళ్ల కూతురు. తన మొహం వైపు చూశాడు. చందమామలా వెలుగుతూ ఉంది. మళ్ళీ చూపు ఆకాశం వైపు తిప్పాడు.

పనులన్నీ ముగించుకుని పక్కనే మరొక నులక మంచంపై మేను వాల్చింది శారద. పక్కన ఏడాది వయస్సున్న కొడుకు ఒక పక్కకు ఒరిగి నిద్ర పోతున్నాడు. కొడుకును కళ్ళారా చూసింది. తన దిష్టే తగిలేట్టు ఉందని చేతులతోనే దిష్టి తీసి మొటికలు విరిచింది. మూతికి అంటిన పాల మరకలను పైట చెంగుతో తుడిచింది. కాసేపు భార్య భర్తల మధ్య మౌనం రాజ్యమేలింది.

"ఏవండీ,మనకు పెళ్ళై ఐదు సంవత్సరాలు అవుతుందా" మెల్లగా మాటలు మొదలుపెట్టింది శారద.

"ఏంటే అర్ధరాత్రి మళ్ళీ మొదలెట్టావా" విసుక్కున్నట్టు అన్నాడు రమణ.

"లేదండి చెప్పండి" అంది శారద సమాదానం చెబుతారా..? లేదా..? అన్నట్టు.

"ఐదు సంవత్సరాలు అయింది. ఇప్పుడేంటి?"

"ఇప్పుడు మనకు ఇద్దరు పిల్లలు కదా"

"అవునూ...."

"కానీ చూస్తూ ఉండగానే పిల్లలు ఎదిగొస్తున్నారు కానీ మనం ఒక్కరూపాయి కూడా ఇప్పుడున్న ఖర్చులకి, మన సంపాదనకి సంసారం జరగట్లేదు కదా". అన్నది నిట్టూరుస్తూ శారద.

"అవునే ఏం చేద్దాం మరి? చూస్తూనే ఉన్నావ్ కదా రేయింబవళ్లు కష్టపడితే కానీ నాలుగువేళ్ళు నోట్లోకి పోవట్లేదు" అన్నాడు రమణ బాధగా.

" అదేనండి, నేనేమైన మీకు సహాయం చేద్దాం అంటే ఇంట్లో పిల్లల్ని వొదిలి ఎక్కడికి వెళ్ళలేమాయే! మీరా ఒక్కరే కష్టపడితే ఇల్లు గడవకపాయె. మనం చదివిన ఈ చదువులకు ఉద్యోగాలు రాకపాయె"

"ఏమి చేద్దాం చెప్పు. దొరికిన పని చేసుకోవాలి. ఇంకొక మార్గం ఏమైనా ఉందా చెప్పు..? చూద్దాము లేవే... కాలం ఎలా నెట్టుకు పోతుందో..?" అని నిద్రవస్తున్నా.... మదిలో మెదిలే అన్ని ప్రశ్నలకు సమాధానం వెతుక్కుంటున్నాడు.

"భవిష్యత్తులో మన ఈ సంపాదనకు బ్రతకలేమేమో అని భయమేస్తుందండి" అని పిల్లవాణ్ణి గట్టిగ హత్తుకొంది మదిలోనే సతమతమవుతూ...

"అవేం మాటలే పిచ్చిదానా నేను లేనా..?" అంటూ భార్యకు ధైర్యం చెప్తూ తాను ధైర్యం సదలిపోకుండా ఉన్నాడు. ఒకసారి భార్య ముఖం వైపు చూశాడు. భార్య చెక్కిలపై చందమామ వెలుగులో మెరుస్తున్న కన్నీటి చెమ్మను చూశాడు. భర్త తన వైపు చూస్తూ ఉన్నాడని సిగ్గుతో కన్నీటి చెమ్మను తుడుసుకుంది. భార్యకు కనిపించకుండా రమణ కన్నీరు తలగడకి తుడుచుకున్నాడు.

గతాన్ని తలుచుకుంటూ వచ్చిన కన్నీటిని దిగమింగుతూ భవిష్యత్తులో మన జీవితాలు కూడా మారుతాయి అనుకుంటూ అలా…ఆకాశం వైపు చూస్తూ ఇంకా ఆలోచిస్తున్నది.

పగలంతా కష్టపడి ఇంటికొచ్చి ప్రశాంతంగా నిద్రపోదాం అంటే చేసిన అప్పుల ఊబిలో నుంచి బయటకి వస్తామో….. రామో…? అని మదితో మాట్లాడుకుంటూ మెల్లగా నిద్రలోకి జారుకున్నాడు రమణ.

నిద్రపోతున్న పిల్లవాణ్ణి గుండెలకు హత్తుకుని ముద్దులాడుతూ…మీ రేపటి భవిష్యత్ కోసం ఎందరో పేద తల్లిదండ్రులు అర్ధరాత్రి కార్చిన కన్నీరు అవిరైపోకుండా ఉంటే అదే ఒక సముద్రంగా మారేది అనుకుంటూ తానూ మెల్లగా నిద్రపోయింది.

ఇదే పేదవాడి కన్నీటి సంద్రపు గాధ

**“This is the story of the ocean of a poor man's tears”.**

# ఉపాధ్యాయ దినోత్సవం



S.శశికళ
Final B.A.(Eco.Mjr)

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నాము. ఉపాధ్యాయ వృత్తికి అతను తెచ్చిన గుర్తింపు, గౌరవమునకు గాను ప్రతి సంవత్సరం తన పుట్టిన రోజైన సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ జరుపుకుంటారు. తరగతి గదిలో దేశ భవిష్యత్తు ఉంటుందని చాటి చెప్పిన ఆచార్యుడు సర్వేపల్లి రాధాకృష్ణన్.

స్వతంత్ర భారత దేశానికి రాధాకృష్ణన్ మొట్ట మొదటి ఉపరాష్ట్రపతిగా 1952లో మరియు రెండవ రాష్ట్రపతిగా 1962-1967 మధ్య బాధ్యతలు నిర్వహించారు. రాధాకృష్ణన్ భారత రాష్ట్రపతిగా రాష్ట్రపతిగా ఉన్నప్పుడు అతని విద్యార్థులు మరియు స్నేహితులు అతనిని పుట్టిన రోజును జరుపుకోవాలని అభ్యర్థించారు. అందుకు అతను సమాధానమిస్తూ నా పుట్టిన రోజును జరుపుకునే బదులు ఉపాధ్యాయ దినంగా పాటిస్తే అది నాకు గర్వకారణం అని తెలిపారు. అప్పటి నుంచి అతని పుట్టిన రోజు సెప్టెంబర్ 5న 1962 నుండి జరుపుకుంటున్నాము.

## భావి భారత రూపకర్తలు ఉపాధ్యాయులు

భావి భారతావనికి ఉపాధ్యాయులే రూపకర్తలు. వీరు వివిధ రంగాల్లో దేశాన్ని ముందుకు తీసుకు వెళ్ళే నాయకులను తయారు చేస్తారు. గొప్ప ఉపాధ్యాయుల వల్లే గొప్ప వ్యక్తులు, దిగ్గజాలు తయారవుతారు. భావి పౌరులకు విద్యా, విజ్ఞానాన్ని అందించి సరైన దిశానిర్దేశం చేయడం ద్వారా జాతి నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారు.

## జీవిత మార్గ దర్శకులారా వందనం..

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా, దేశ వ్యాప్తంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయులను సన్మానిస్తారు. జీవితంలో సరైన మార్గాన్ని చూపించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటారు. ఉపాధ్యాయులారా మీరు అందించిన అమూల్యమైన జ్ఞానానికి మరియు మీరు చూపిస్తున్న దిశా, మార్గదర్శనానికి వందనం. ఉపాధ్యాయులు మనకు బోధించడమే కాదు ఏది మంచి మార్గం, ఏది చెడు వంటి మంచి విషయాలు చెప్పి సమాజంలో మనం మంచి వ్యక్తులుగా మార్చడానికి ప్రయత్నిస్తారు. గొప్ప

గొప్ప విజయాలు సాధించడానికి పట్టుదల యెంత అవసరమో, లక్ష్యాన్ని చేరుకునే మార్గం నుంచి పక్కదారి పట్టకుండా చూసే గురువు కూడా అంతే అవసరం. అమ్మా, నాన్న మనకు జన్మనిస్తే ఉపాధ్యాయుడు ఆ జన్మకు సార్థకత చేకూరుస్తాడు. రైతు, జవాన్ లాగా దేశానికి నిజమైన సేవ చేసేది ఉపాధ్యాయులే. ఎందుకంటే భావి భారత పౌరులను తీర్చిదిద్దేది, దేశాన్ని అభివృద్ధి బాట పట్టించేది వారే. అందుకే

"గురు బ్రహ్మ గురువిష్ణు గురు దేవో మహేశ్వరహ
గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః" అంటారు.

## ముగింపు

తల్లిదండ్రులు ఎంత గొప్పనో, గురువు కూడా అంతే గొప్ప. కానీ కొంతమంది విద్యార్థులు గురువులకు గౌరవం ఇవ్వరు. గురువును గౌరవించాలనేది ఈ ఉపాధ్యాయ దినోత్సవం యొక్క ఉద్దేశం. రైతు, జవాన్ లాగా గురువుది కూడా గొప్ప సేవే. గురువు చేసే సేవ వలన తరతరాలు బాగుపడతాయి.

# ఇదికాదు ముగింపు

(మరణించి ఏమి సాధించలేము-బ్రతికి సాధించాలి)

(కొంత సామాజిక మాధ్యమాల సౌజన్యంతో)



G.భువనేశ్వరి

Final B.A.(Eco.Mjr)

సృష్టిలోని జీవరాసుల్లో మానవ జన్మ అత్యుత్తమమైనదని పెద్దలు చెబుతారు. మేధస్సులో, జీవితాన్ని సౌలభ్యంగా మార్చుకోవడంలో భూమిపై ఉన్న అన్ని జీవరాసులతో పోలిస్తే మనిషి ఎంతో ముందంజలో ఉంటాడు. అయితే, జీవన పయనంలో ఎదురయ్యే సవాళ్లకు భయపడి కొంతమంది నిండు జీవితాన్ని అర్థాంతరంగా చేజేతులా అంతం చేసుకుంటుండటం తీవ్ర ఆవేదన కలిగిస్తుంది.

## ఏటికేడాది పెరుగుతున్న బలవన్మరణాలు

జాతీయ నేర గణాంక సంస్థ లెక్కల ప్రకారం నిరుడు దేశవ్యాప్తంగా 1.64 లక్షల మంది వివిధ కారణాలతో బలవన్మరణాలకు పాల్పడ్డారు. అంటే, రోజుకు సగటున 450 మంది ఆత్మహత్య చేసుకొన్నారు. 2020లో నమోదైన బలవన్మరణాలు 1.53 లక్షలు. అంతకు ముందు ఏడాది అవి 1.39 లక్షలు. దీన్నిబట్టి ప్రతి సంవత్సరం ఆత్మహత్యల సంఖ్య పెరుగుతున్నట్లు అర్థమవుతోంది. నిరుడు తెలంగాణలో పదివేలు, ఆంధ్రప్రదేశ్లో ఎనిమిది వేల ఆత్మహత్య ఘటనలు వెలుగు చూశాయి. బలవన్మరణాల పరంగా మహారాష్ట్ర, తమిళనాడు, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్ ముందు వరసలో ఉన్నాయి.

## బలవన్మరణాలకు కారణాలు

వృత్తిగత లేదా భవిష్యత్తుకు సంబంధించిన సమస్యలు, ఒంటరితనం, వేధింపులు, దూషణలు, కుటుంబ సమస్యలు, మానసిక ఇబ్బందులు, మద్యానికి బానిసగా మారడం, ఆర్థిక నష్టాలు లాంటివి ఆత్మహత్యలకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. నిరుడు మొత్తం ఆత్మహత్యల్లో ఆరు శాతానికిపైగా మాదకద్రవ్యాలు, మద్యం ఊబిలో కూరుకుపోవడం వల్ల సంభవించాయి. వివాహ బంధంలో సమస్యలు, ప్రేమ వైఫల్యాలు వరసగా 4.8శాతం, 4.6శాతం చొప్పున బలవన్మరణాలను పురిగొల్పాయి. గతేడాది ఆత్మహత్యలకు పాల్పడినవారిలో గృహిణులు 14శాతం, స్వయంఉపాధి పొందినవారు 12.3శాతం, వేతనజీవులు దాదాపు పదిశాతం, నిరుద్యోగులు 8.4శాతం, విద్యార్థులు ఎనిమిది శాతం, వ్యవసాయ రంగంలోని వారు 6.6శాతం, రోజు కూలీలు 25శాతం ఉన్నారు. 2020తో పోలిస్తే గతేడాది విద్యార్థుల బలవన్మరణాలు 4.5శాతం పెరిగి పదమూడు వేలకు చేరాయి.

## కుంగిన హృదయాలకు సాంత్వన అవసరం

ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో ఆత్మహత్య నివారణకు సరైన జాతీయ స్థాయి వ్యూహాలు కొరవడ్డాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆక్షేపించింది. వయసుడిగిన తరవాత ఆర్థిక, ఆరోగ్య సమస్యల కారణంగా పెద్ద వయస్కులు తీవ్ర అభద్రతకు గురవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. యువత సైతం ఇటీవలి కాలంలో ఒత్తిడికి చిత్తవుతోంది. విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి గురించి పట్టించుకోకుండా కేవలం ర్యాంకులు, మార్కులే పరమావధిగా మారిన వేలంవెర్రి చదువుల భారాన్ని మోయలేక తీవ్ర ఆత్మన్యూనతతో విద్యార్థులు ప్రాణాలు తీసుకుంటున్నారు. తల్లిదండ్రులను తీరని శోకసంద్రంలో ముంచుతున్నారు. పిల్లల ఆలోచనలను, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే సామర్థ్యం నేటి చదువుల్లో నేతిబీర చందమైందని ఈ ఆత్మహత్యలు చాటుతున్నాయి.

మనసులో బాధను పంచుకొనే వ్యక్తి కరవై ఎంతోమంది దయనీయ స్థితిలో బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఆత్మహత్య ఆలోచనలను సకాలంలో గుర్తించి మానసిక నిపుణులను సంప్రదించేలా చూడాలి. కుంగిన హృదయాలను సాంత్వన వచనాలతో సేదతీర్చే గురువులు, కుటుంబ సభ్యులు, సహోద్యోగులు, మిత్రులు ఉన్న చోట ఆత్మహత్యలు తగ్గుతాయి. వైఫల్యాలకు కుంగిపోయి అంతటితో తమ ప్రయత్నాలను, జీవితాన్ని ముగించుకుంటే ఐన్‌స్టీన్, ఎడిసన్ లాంటివారిని తరతరాలు గుర్తుంచుకొనేవి కావు. జీవితంలో వైఫల్యాలను చవి చూసిన ఎంతోమంది అకుంఠిత దీక్షతో అద్భుత విజయాలు సాధించారు. ఆ పట్టుదలకు కంకణబద్ధులైనవారే జీవితాన్ని అర్థవంతంగా మలచుకుంటారు.

## ఆత్మహత్యల నివారణ దినోత్సవం ఎందుకు ముఖ్యమైనవి?

ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం అనేది ఆత్మహత్య గురించి అవగాహన పెంచడం, ఆత్మ న్యూనతా భావాన్ని తగ్గించడం మరియు ప్రపంచ వ్యాప్తంగా ఆత్మహత్యల నివారణ ప్రయత్నాలను ప్రోత్సహించడానికి ఏర్పాటు చేయబడినది. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 10న ఈ దినం నిర్వహించబడుతుంది.

నేటి కాలంలో ఆత్మహత్య అనేది ప్రపంచ వ్యాప్తంగా వ్యక్తులు, కుటుంబాలు మరియు సమాజాలను ప్రభావితం చేసే ఒక ప్రధాన సమస్య. ఈ సమస్యను పరిష్కరించడానికి ఈ రోజు ఒక శక్తివంతమైన చైతన్యంగా ఈ దినోత్సవం పని చేస్తుంది. ఇందులో సమాజాలను భాగస్వాములను చేయడం, ఆత్మహత్యలపై అవగాహనను ప్రోత్సహించడం మరియు వ్యక్తులు మద్దతు కోసం ముందుకు రావాలని ప్రోత్సహించడం ద్వారా ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం సమాజంలో ఆత్మహత్యల ద్వారా జరిగే విషాదాలను నివారించడంలో మరియు ఆత్మహత్య చేసుకున్న వారిని ఆదుకోవడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

సంక్లిష్టమైన మరియు ఒత్తిడితో కూడిన సమస్యను ఎదుర్కొనేందుకు మరియు ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించే రోజు ఇది. ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం యొక్క చరిత్ర మరిము ప్రాముఖ్యతను పురస్కరించుకుని ప్రపంచ ఆరోగ్య సంస్థ (World Health Organization) సహకారంలో అసోషియేషన్ ఫర్ ప్రివెన్షన్. (International Association for Suicide Prevention) అంతర్జాతీయ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని 2003లో మొదటి సారిగా నిర్వహించింది. అప్పటి నుండి ఇది ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా సెప్టెంబర్ 10న ప్రజలు జరుపుకుంటున్నారు. పై రెండు సంస్థలు ఆత్మహత్య నివారణకు ఉమ్మడి నిబద్ధతతో కార్యాచరణ చేస్తున్నాయి.

## సానుకూల దృక్పథం

జీవన గమనంలో సమస్యలకు భయపడి జీవితాన్నే సమస్యగా భావించి తీవ్రమైన నిర్ణయాలు తీసుకోవడం సరికాదు. వెలుగు నీడల జీవితంలో సమస్యలను అధిగమిస్తూ పూర్తి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి. ఆత్మహత్యలను నివారించాలంటే ప్రజల్లో జీవితం గొప్పదనం పట్ల సరైన అవగాహన కల్పించాలి. ఆర్థికంగా చితికిపోయినవారు, దీర్ఘకాలిక రోగులు, కుటుంబ కలహాలతో విసిగిపోయిన గృహిణులు, వైఫల్యాలతో నిరాశలోకి వెళ్ళిపోయిన విద్యార్థులకు జీవితంపై ఆశలు నింపాలి. ఇలాంటి వారి కోసం ప్రభుత్వాలు ప్రత్యేక కాల్సెంటర్లను ఏర్పాటు చేయాలి. కష్టాల సేద్యంతో సతమతమవుతున్న రైతులకు సర్కారులు అండగా నిలవాలి. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలి. యువతే దేశానికి వెన్నెముక. వారు నిరాశ, నిస్పృహల్లోకి జారిపోకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి. నిత్యం వారికి కొంత సమయం కేటాయించి కుటుంబ అనుబంధాలు, జీవితం విలువ అర్థమయ్యేలా చూడాలి ఉపాధ్యాయులు, అధ్యాపకులు సైతం పిల్లల్లో సానుకు దృక్పథాన్ని పెంపొందించడం తప్పనిసరి. కష్టాలకు ఎదురీది ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగిన మనిషే పరిపూర్ణుడు. ఈ విషయాన్ని అందరూ గుర్తించినప్పుడే బలవన్మరణాలకు అడ్డుకట్ట పడుతుంది.